


పటాకులు కాలుస్తున్న మంత్రి ఎర్రబెల్లి దంపతులు

## దీపావళి సంబురాల్లో మంత్రి ఎర్రబెల్లి దంపతులు

పాలకుర్తి, నవంబర్ 13 : దీపావళి సంబురాల్లో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు దంపతులు పాల్గొన్నారు. ఆదివారం రాత్రి మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయం వద్ద ఉషాదయాకర్‌రావు, పార్టీ నాయకులు, స్థానిక పిల్లలతో కలిసి ఆయన సరదాగా పటాకులు కాలుస్తూ అందరిని అలరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ దీపావళి అంటేనే వెలుగుకు ప్రతీక అని, చీకటిపై వెలుగు, చెడుపై మంచి, అజ్ఞానంపై జ్ఞానం, దుష్ట శక్తులపై దైవశక్తి సాధించిన విజయాలకు ప్రతీక అని అన్నారు. రాష్ట్ర ప్రజలకు ఆయన దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలంతా సకల శుభాలు, సంపదలు, సౌభాగ్యాలు, ఆయురారోగ్యాలు, భోగభాగ్యాలు అష్ట ఐశ్వర్యాలు, విజయాలు కలగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పస్నూరి నవీన్‌కుమార్, ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, సర్పంచ్ వీరమనేని యాకాంతారావు, జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్‌రావు, మేడారపు సుధాకర్ పాల్గొన్నారు.



మంత్రి సమక్షంలో చేరిన ధరావత్‌తండా, చింతబావితండా వాసులు

## ఎర్రబెల్లి సమక్షంలో భారీగా చేరికలు

దేవరుప్పుల, నవంబర్ 13 : దేవరుప్పుల మండల వ్యాప్తంగా పలు గ్రామాల నుంచి వందలాది మంది కాంగ్రెస్ నాయకులు, శ్రేణులు ఎర్రబెల్లి దయాకర్‌రావు సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. మండలంలోని గొల్లపల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ కన్న యాదయ్య, ఆకవరం శ్రవణ్‌కుమార్‌రెడ్డి, కన్న రామకృష్ణ, ధరావత్ తండా నుంచి ధరావత్ వెంకన్న, నవీన్ నేతృత్వంలో, చింతబావి తండా నుంచి కున్సోత్ యాదా, రమేశ్ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్‌ఎస్‌లో చేరగా వారికి మంత్రి ఎర్రబెల్లి గులాబీ కండవాలు కప్పారు. లకావత్ తండా నుంచి బానోత్ చిలకమ్మ, మూఢ రాహుల్, లకావత రాజేందర్, మూఢ రాములు కాంగ్రెస్‌ను వీడి బీఆర్‌ఎస్‌లో చేరారు. ఇక ధర్మాపురం, కామారెడ్డిగూడెం, మన్‌పహాడ్ నుంచి చేరికలు జరిగాయి. కార్యక్రమాల్లో ఆయా గ్రామాల ఇన్‌చార్జీలు, గ్రామశాఖ అధ్యక్షులు, ప్రజాప్రతిధులు ఉన్నారు.

## ఎర్రబెల్లి గెలుపు కోరుతూ హైదరాబాద్‌లో ప్రచారం



రామంతాపూర్‌లో మాధాపురం వాసిని ఓటడుగుతున్న శ్రేణులు

దేవరుప్పుల : పాలకుర్తి బీఆర్‌ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావు గెలుపు కోరుతూ పార్టీ శ్రేణులు హైదరాబాద్‌లో నివాసముంటున్న వారి వద్దకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. పాలకుర్తి నియోజకవర్గంలో ఓటు ఉండి, హైదరాబాద్‌లో నివాసముంటున్న వారి ఇళ్లకు వెళ్లి ఈ నెల 30ఓటు వేయడానికి స్వగ్రామం రావాలని, ఎర్రబెల్లి కారుగుర్తుకు ఓటెయ్యాలని వారికి వివరించారు. మండలంలోని మాధాపురం, చినమడూరు, పాలకుర్తి, వావిలాలకు చెందిన ప్రజలు రామంతాపూర్, ప్రగతినగర్లో ఉంటున్నారు. కాగా సోమవారం వారిని మాధాపురం గ్రామానికి చెందిన చుక్కా శ్రీనివాస్, గుర్రం సోమనర్సయ్య, యాదగిరి, ఎల్లయ్యాబెజగం లింగయ్య, ప్రవీణ్, సిద్ధులుతోపాటు పలువురు బీఆర్‌ఎస్ నాయకులు కలిసి ప్రచారం చేశారు. ఎర్రబెల్లి గ్రామాల్లో చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించి కారుగుర్తుకు ఓటేసి మంత్రి దయాకర్‌రావును మరోమారు గెలిపించాలని కోరారు.

## గ్రామాల్లో బీఆర్‌ఎస్ ప్రచార హోరు

దేవరుప్పుల మండల వ్యా ప్తంగా అన్ని గ్రామాల్లో బీఆర్‌ఎస్ ప్ర చారం జోరందుకుంది. జరిగిన అ భివృద్ధిని వివరిస్తూ కారు గుర్తుకు ఓ టేసి మంత్రి ఎర్రబెల్లిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నారు. సోమవారం దుబ్బదండా, కామారెడ్డిగూడెం, కడవెండి, దేవరుప్పు ల, నీర్మాల, కోలుకొండ, పెదతండా గ్రామాల్లో ఉదయం ప్రచారం నిర్వహించడంతో ఆయా ప్రాంతాలు గులాబీ మయమయ్యాయి.

# పాలకుర్తి ప్రగతికి ఐకాన్

- అటు పర్యాటకం.. ఇటు ప్రగతి పరుగులు
- నాడు కరువుకు నెలవు.. నేడు పంటల కల్పతరువు
- తొమ్మిదిన్నరేళ్లలో నియోజకవర్గాన్ని ఆదర్శంగా మార్చిన మంత్రి ఎర్రబెల్లి
- అభివృద్ధిలో అగ్రభాగాన తొర్రూరు
- నేడు తొర్రూరుకు సీఎం కేసీఆర్





తొర్రూరులో యతిరాజారావు స్మారక పార్కు, పాలకుర్తి మండలం వల్మిడిలోని సీతారామచంద్రస్వామి ఆలయం

జనగామ, నవంబర్ 13 (నమస్తే తెలంగాణ) : పాలకుర్తి ఒకప్పుడు చిన్న ఊరు.. కరువుకు కేరాఫ్.. ఎటు చూసినా ఎండిన పొలాలు.. పాలకుర్తి, దేవరుప్పులలో పేరుకే దేవాదుల కాలువలు ఉన్నా చుక్క నీటికి నోచుకోని వైనం.. గుక్కెడు నీటికి నోచుకోక బతుకుదెరువుకు వలస లు వెళ్లిన ప్రాంతం నేడు ఏడాదికి రెండు పంటల కల్పతరువుగా మారి ఎటుచూసినా పచ్చటి పొలాలతో కనువిం దు చేస్తుంది. తెలంగాణ రాకముందు.. తెలంగాణ వచ్చిన తర్వాత పాలకుర్తిని బేరీజు వేసుకుంటే తొమ్మిదిన్నరేళ్లలో పాలకుర్తి అటు పర్యాటకంగా.. ఇటు ప్రగతిలో పరుగులు పెడుతుంది. నియోజకవర్గం ఈ తొమ్మిదిన్నరేళ్లలో సాధించిన పురోగతి అంతా ఇంతా కాదు. నియోజకవర్గ అభివృద్ధికి వేల కోట్ల రూపాయలను నియోజకవర్గ అభివృద్ధికి సీఎం కేసీఆర్ ప్రభుత్వం కేటాయించింది. దీంతో నియోజకవర్గం అభివృద్ధిలో పరుగులు పెట్టి ఆదర్శంగా నిలిచింది. నేడు సీఎం కేసీఆర్ తొర్రూరుకు వస్తున్న సందర్భంగా ఇక్కడ జరిగిన అభివృద్ధిని మరోసారి గుర్తు చేసుకుందాం..

తొర్రూరు సహా పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల మండల కేంద్రాల్లో నాలుగు వరసల రోడ్లుతో సెంట్రల్ లైటింగ్‌తో సుందరీకణ పనులతో రూపురేఖలు మారాయి. తొర్రూరులో యతిరాజారావు పార్కు పట్టణానికే ఐకాన్‌గా మారింది. ఇక్కడ నిర్మించిన 100ఆసుపత్రి, రూ.4కోట్లతో పూర్తిచేసిన వెజ్‌నాన్ వెజ్ మార్కెట్ వినియోగదారులకు అందుబాటులోకి వచ్చింది.

పాలకుర్తిలో రూ.100కోట్లతో టూరిజం కారిడార్‌లో భాగంగా అయోధ్య, భద్రాద్రి తర్వాత అంత పేరున్న వల్మిడి రామాలయం రూ.50కోట్ల పునర్ నిర్మించి ప్రారంభించుకోవడం, బమ్మెర పోతన, పాలకుర్తి సోమనాథుడి విగ్రహం, పర్యాటక అభివృద్ధిలో భాగంగా పాలకుర్తిలో హరిత హోటల్ వంటి పనులతో అక్కడి నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తన మార్క్‌ను చూపిస్తున్నారు. పాలకుర్తిలో 30పడకల ఆస్పత్రి, రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీ, కొడకండ్లలో 100 ఎకరాల్లో మినీ టెక్స్‌టైల్స్ పార్కు శంకుస్థాపన చేనేత కార్మికుల చిరకాల వాంఛ తీరబోతున్నది. పోచంపాడు ద్వారా ఎస్ఆర్‌ఎస్‌పీ కాలువ నుంచి కాళేశ్వరం జలాలు మైలారం రిజర్వాయర్ ద్వారా రాయపర్తి, తొర్రూరు, పెద్దవంగర, కొడకండ్ల మండలాల కాలువల్లో 365రోజులు సంవృద్ధిగా నీరు లభిస్తున్నది. ఇక వాగవతలి ప్రాంతాలకు స్టేషన్‌ఘన్‌పూర్, నవాబ్‌పేట దేవాదుల రిజర్వాయర్ ద్వారా పాలకుర్తి, దేవరుప్పుల మండలాలల్లోని అన్ని చెరువుల ద్వారా అటు ఏటా రెండు పంటలకు నీరందుతుంటే ఇటు కేవలం 5మీటర్ల లోతున నీళ్లుండేలా భూగర్భజలాల పెంపుతో బహుళ ప్రయోజనం చేకూరుతున్నది. రూ.1000కోట్లతో నియోజకవర్గంలోని మండల్ టు మండల్ బీటీరోడ్లు మట్టి రోడ్లు లేకుండా అన్ని గ్రామాల్లో సీసీరోడ్లు, గూడూరు నుంచి ధర్మాపురం, విస్నూరు నుంచి దేవరుప్పుల, సింగరాజుపల్లి నుంచి జీడికల్ డబుల్ రోడ్లు నిర్మాణంతో పాలకుర్తి నియోజకవర్గ రూపురేఖలు మారిపోయాయి. యశ్వంతపూర్, దేవరుప్పుల వాగులు, దేవరుప్పుల, తొర్రూరు, పెద్దవంగర, కొడకండ్ల ప్రాంతాల వాగులు, వంకలపై 35చెక్‌డ్యాంలు నిర్మించి పరివాహక ప్రాంతం సహా అన్ని వారి పరిసర మండలాల్లో భూగర్భజలాలు వృద్ధి చెందాయి.

## సీఎం సభకు పార్కింగ్ స్థలాలు ఇవే ..

తొర్రూరు, నవంబర్ 13 : తొర్రూరులో మంగళవారం తలపెట్టిన ప్రజా ఆశీర్వాద సభకు పాలకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ మండలాల నుంచి తరలి వచ్చే బీఆర్‌ఎస్ శ్రేణులు, ప్రజలు వారి వాహనాలను నిర్దేశిత ప్రదేశాల్లో పార్కింగ్ చేసుకోవాలని తొర్రూరు డీఎస్పీ జీ వెంకటేశ్వరబాబు తెలిపారు. రాయపర్తి మండలం, రాయపర్తి రూట్‌లో ఉన్న పాలకుర్తి మండలానికి సంబంధించిన గ్రామల నుంచి బహిరంగ సభకు వాహనాల్లో వచ్చే కార్యకర్తలు ఊకల్ గ్రామం మీదుగా గుర్తూరు, కంఠాయపాలెం, మడిపెల్లి గ్రామాల మీదుగా మహబూబాబాద్ రూట్‌లో ఆర్యభట్ట స్కూల్ ముందు ఉన్న సభ ప్రాంగణానికి చేరుకోవాలన్నారు. పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల, పెద్దవంగర మండలాల నుంచి బహిరంగ సభకు వాహనాల్లో వచ్చే కార్యకర్తలు తొర్రూరు టౌన్ మీదుగా సభ ప్రాంగణానికి చేరుకోవాలని, మాటేడు, పతేపురం, పోలెపల్లి, చీకటాయపాలెం, చెర్లపాలెం గ్రామాల నుంచి వచ్చే పోలెపల్లి, ఎస్‌వీకే తండా మీదుగా సభ ప్రాంగణానికి రావాలన్నారు. పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల, పెద్దవంగర మండలం వారికీ సంబంధించిన వాహనాలు ఆర్యభట్ట స్కూల్ పక్కన గల ఖాళీ స్థలంలో పార్కింగ్ చేసుకోవాలి. రాయపర్తి మండలం వారు హెచ్‌పీ పెట్రోల్ బంక్ తొర్రూరు–మహబూబాబాద్ రోడ్ పక్కన గల ఖాళీ స్థలంలో పార్కింగ్ చేసుకోవాలన్నారు. తొర్రూరు మండలం నుంచి వచ్చే వాహనాలు తొర్రూరు పశువుల మార్కెట్ ముందు గల ఖాళీ స్థలంలో పార్కింగ్ చేసుకోవాలని సూచించారు. ట్రాఫిక్‌కు అంతరాయం తలెత్తకుండా సహకరించాలని డీఎస్పీ జీ వెంకటేశ్వరబాబు కోరారు.

# సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి

- ఎవరేం చేసినా వచ్చేది.. బీఆర్‌ఎస్ ప్రభుత్వమే..
- నేటి తొర్రూరు సీఎం సభకు భారీగా తరలిరావాలి
- బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి, మంత్రి దయాకర్‌రావు
- పార్టీ శ్రేణులతో సమావేశం



పెద్దవంగరలో మాట్లాడుతున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

పెద్దవంగర/రాయపర్తి, నవంబర్ 13 : ''తెలంగాణ అభివృద్ధి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యం.. ఆయన సీఎంగా లేని తెలంగాణ రాష్ట్రాన్ని ఊహించుకోలేం.. ఇప్పుడు ఒక్క ఓటు తప్పు జరిగితే రాష్ట్రం మళ్లీ అంధకారమే అవుతుంది.. కాంగ్రెస్ వస్తే రాష్ట్రంలో అమలయ్యే సంక్షేమ పథకాలు అన్ని బంద్ అవుతాయి''.. అని పాలకుర్తి బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. పెద్దవంగర, రాయపర్తి మండల కేంద్రాల్లోని పార్టీ కార్యాలయాల్లో సోమవారం నిర్వహించిన తొర్రూరులో జరుగబోయే సీఎం సభ సన్నాహక ముఖ్యనాయకుల సమావేశంలో మంత్రి మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిని విస్మరించిందని.. పాలకుర్తిలో ఇటీవల జరిగిన సభలో పాలకుర్తి నియోజకవర్గ బిడ్డలు అభివృద్ధిపై ప్రశ్నిస్తే కాలుతో తన్నిన రేవంత్ అరాచకం, అహంకారం ఎట్లా ఉందో ప్రజలు గమనించాలన్నారు. కేసీఆర్ సర్కారు అభివృద్ధి, సంక్షేమాన్ని పరుగులు పెట్టించిందన్నారు. అరాచకాల కాంగ్రెస్ వైపో.. అభివృద్ధి చేసే బీఆర్‌ఎస్ వైపో ప్రజలు నిర్ణయించుకోవాలన్నారు. కాంగ్రెస్, బీజేపీ ఢిల్లీ పార్టీలతో ఒరిగేదేమీలేదన్నారు. కార్యకర్తలు కష్టపడి పని చేసి తనకు భారీ మెజార్టీ వచ్చేలా కృషి చేయాలని సూచించారు. ఎవరు ఎన్ని ఎత్తులు వేసినా వచ్చేది బీఆర్‌ఎస్ ప్రభుత్వమేనని చెప్పారు. నేడు(మంగళవారం) తొర్రూరులో జరిగే సీఎం సభకు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ప్రతిసారి ఎన్నికల సమయంలో చుట్టపుచూపుగా వస్తున్న పత్తా (అడ్రస్) లేని అభ్యర్థులను నమ్మి ఓట్లు వేస్తే ప్రజలకు ఎల్లకాలం పాట్లు పడక తప్పదని ఆయన హెచ్చరించారు. పాలకుర్తి నియోజకవర్గం వ్యాప్తంగా జరిగిన అభివృద్ధిని చూసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

### అత్తాకోడళ్ల మాయలో పడొద్దు..

**బీఆర్‌ఎస్ నేత, ఎన్నారై తిరుపతిరెడ్డి**

ఫిజా.. బర్గర్‌ల అత్తాకోడళ్ల మాయలోపడొద్దనని బీఆర్‌ఎస్ నేత, ఎన్నారై ఎర్రంరెడ్డి తిరుపతిరెడ్డి అన్నారు. రేవంత్‌రెడ్డి ఎంతో మందిని మోసం చేశాడన్నారు. కోట్ల రూపాయలతో టీపీసీసీ అధ్యక్ష పదవి కొన్న పెద్ద మోసగాడన్నారు. సీట్ల అమ్మకాలకు రేట్లు పెట్టి మాలాంటి నాయకులకు పెద్ద కుచ్చుటోపీ పెట్టారని మండిపడ్డారు. రేవంత్ లాంటి దొంగ చేతిలో కాంగ్రెస్ ఖతం కావడం ఖాయమన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి గత్యంతరం లేకుంటే తనను నియోజకవర్గాన్ని కాపాడాలని రేవంత్‌రెడ్డి కోరారని, డబ్బులకు అమ్ముడుపోయి టికెట్ ఇవ్వకుండా వెన్నుపోటు పొడిచారని తిరుపతిరెడ్డి అన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో మంత్రి ఎర్రబెల్లి గెలుపును ఆపడం ఎవరివల్లా కాదన్నారు. 70వేల మెజార్జీ ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. పెద్దవంగరలో మండల నాయకులు సోమేశ్వర్‌రావు, గోపాల్‌రావు, పాలకుర్తి దేవస్థాన, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ రామచంద్రయ్యశర్మ, రైతు బంధు సమితి మండల సభ్యుడు సోమనర్సింహారెడ్డి, బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు ఐలయ్య, సంజయ్, రైతు బంధు సమితి మండల కన్వీనర్ సోమారెడ్డి, నాయకులు యాదగిరిరావు, సుధీర్‌కుమార్, వెంకన్న, సునీల్‌రెడ్డి, శ్రీనివాస్, మనోహర్, సుధాకర్, జ్ఞానేశ్వరాచారి, మల్లికార్జునచారి, రాజుయాదవ్, కమారస్వామి, సోమన్ననాయక్, సమ్మయ్య, రఘు, యూత్ నాయకులు హరీశ్, అనుదీప్, యాకన్న, రామ్మూర్తి, రాయపర్తిలో జరిగిన సమావేశంలో ఎన్‌ఆర్‌ఐ ఐసెల్ బీఆర్‌ఎస్ నాయకుడు ఎర్రంరెడ్డి తిరుపతిరెడ్డి, ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ బిల్ల సుధీర్‌రెడ్డి, రైతు బంధు మండల కోఆర్డినేటర్ ఆకుల సురేందర్‌రావు, మండల నాయకులు గుడిపూడి గోపాల్‌రావు, పూస మధు, గారె నర్సయ్య, నంగునూరి అశోక్‌కుమార్, వనజారాణి, నాగపురి రాంబాబు, తాళ్లపల్లి శ్రీనివాస్‌రావు, పరుపాటి రవీందర్‌రెడ్డి, చెవ్వ కాశీనాథం, చిన్నాల రాజబాబు తదితరులు పాల్గొన్నారు.